క్లుప్తంగా

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి



తోట్లవల్లూరు: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీకా ఇమ్మానుయేలు తెలియజేశారు. మండలంలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం జరిగింది. బొడ్డపాడు, చినపులిపాక, వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, యాకమూరు, రొయ్యూరు గ్రామాల్లోని పాఠశాలల్లో ఇమ్మానుయేలు ఆధ్వర్యంలో ఎస్టీయూ నాయకులు సభ్యత్వ నమోదును నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సత్యవంతు, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, జిల్లా ఫైనాన్స్ కమిటీ సభ్యుడు జయరాజు, మండల ప్రధానకార్యదర్శి రవి, బాల ప్రసాదరాజు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పైప్‌లైన్ లీకులపై స్పందించండి



గుడివాడ టౌన్: మంచినీటి పైప్ లైన్లు లీకులు ఏర్పడటం వలన వాటిలో మురుగునీరు చేరి నీరు కలుషితం అవుతుందని డ్రింకింగ్ వాటర్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యుడు కె.ఆంజనేయ ప్రసాద్ అన్నారు. స్థానిక 8వ వార్డులోని పైప్ లైన్ లీకేజీపై ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైప్‌లైన్ లీకును గమనించిన ప్రజలు సంబంధిత వార్డు వలంటీర్లకు సమాచారం ఇస్తే వారు ఉద్యోగుల ద్వారా సమస్యను పరిష్కరిస్తారన్నారు. ప్రజలు లీకులు గమనించిన వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

అగ్ని ప్రమాద బాధితురాలికి సాయం



ముదినేపల్లి రూరల్ : అగ్నిప్రమాద బాధితురాలికి వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం సాయమందించారు. ముదినేపల్లి శివారు అన్నవరానికి చెందిన ఈడే నాంచారమ్మ ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దీపావళి రోజు దగ్ధమైంది. నాంచారమ్మకు పార్టీ నేతలు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందజేశారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శీలం రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు మరీదు నాగయ్య, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోత్రు ఏసుబాబు, నాయకులు నిమ్మగడ్డ భిక్షాలు, కోమటి విష్ణువర్ధన్, బొర్రా శేషుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, షేక్ అల్లా భక్షు, బత్తిన కిషోర్, రాచూరి కుమార్, దివి సతీష్, సోమల సురేష్ పాల్గొన్నారు.

దిశ యాప్‌పై అవగాహన

ముదినేపల్లి రూరల్ : దిశ యాప్ ప్రయోజనాలపై విద్యార్థులకు ఎస్ఐ డి.వెంకట్‌కుమార్ బుధవారం అవగాహన కల్పించారు. కళాశాలలకు వెళ్లేందుకు స్థానిక బస్టాండ్ వద్ద వేచి యున్న విద్యార్థినులు, మహిళలతో సదస్సు నిర్వహించారు. ప్రతి మహిళా దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ఇందుకు పోలీసు సిబ్బంది సహకరిస్తున్నట్టు చెప్పారు.

భవిష్యత్తు తరాల మేలుకు మళ్లీ జగనే రావాలి

- ఎమ్మెల్యే డీఎన్నార్
- 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాలు
- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు



ఆచవరంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు



కుదరవల్లిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



సదస్సులో మాట్లాడుతున్న పాలేటి చంటి



చోరగుడిలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ వెంకట రమణకుమారి

కైకలూరు: భవిష్యత్తు తరాలకు మరింత మంచి జరగాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రిగా రావాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఆచవరం గ్రామంలో బుధవారం నిర్వహించారు. పార్టీ జెండా, అభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. గ్రామంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.27 కోట్లు వచ్చాయన్నారు. ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ కురేళ్ల బేబీ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, శ్యామలాంబపురం, గోపవరం, వింజరం గ్రామాల సర్పంచులు సంకు కోటేశ్వరరావు, ధర్మరాజుల నాగమణి, ఉలిసి వసంత కుమారి, నాయకులు బూరుబోయిన శ్రీనివాసరావు, శ్రీ రామలింగేశ్వర దేవస్థాన చైర్మన్ బూరుబోయిన మోహనరావు, పంచాయతీ కార్యదర్శి రవికిరణ్, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగన్ సుపరిపాలన అవసరం

తోట్లవల్లూరు: సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన రాష్ట్రానికి ఎంతో అవసరమని ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి అన్నారు. మండలంలోని బొడ్డపాడు సచివాలయంలో 'పల్లెకు పోదాం', 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలి' కార్యక్రమాలు బుధవారం సాయంత్రం జరిగాయి. గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ ఆరేపల్లి రాము, ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, ఎంపీటీసీ దారం రోజారాణి, పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

పమిడిముక్కల: మండంలోని చోరగుడి గ్రామంలో 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి', 'పల్లెకు పోదాం' కార్యక్రమంబుధవారం నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను జెడ్పీటీసీ సభ్యురాలు యేనుగ వెంకట రమణకుమారి ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ బుక్‌లెట్‌ను అందజేశారు. ఎంపీడీఓ విఠల్‌పాల్, యలమంచిలి గణేష్, కంభపు రాంబాబు, వైస్ ఎంపీపీలు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, ఎంపీటీసీ మత్రి దుర్గారావు, మండల సచివాలయాల కన్వీనర్ పరసా జగన్, పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, మత్రి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.16 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం

గుడివాడ టౌన్(నందివాడ): అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ పెయ్యల ఆదాం అన్నారు. బుధవారం నందివాడ మండలం కుదరవల్లి గ్రామంలో 'పల్లెకు పోదాం', 'ఏపీకి జగనన్న ఎందుకు కావాలి' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి పనుల వివరాల బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో 5,168 మంది లబ్ధిదారులకు ప్రత్యక్ష, పరోక్షంగా రూ.13 కోట్లు అందజేశారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామంలో రూ.3 కోట్లు, మొత్తం రూ.16 కోట్లు గ్రామాభివృద్ధికి ఖర్చు చేసిన ఘనత స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని), రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. దుక్కిపాటి శశిభూషణ్, గ్రామ సర్పంచ్ వసంతల సత్యవతి, ఎంపీటీసీ గుజ్జుల చైతన్యజ్యోతి, ఎంపీడీఓ ఎస్వీ నాగేశ్వరరావు, కందుల నాగరాజు, కృష్ణ, గుజ్జుల లాజరు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయం

గుడివాడరూరల్: మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో బుధవారం 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' అనే కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలసి ఎంపీపీ గద్దే పుష్పరాణి నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌లు మాట్లాడారు. వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, సర్పంచ్ వెలగలేటి రమ్య, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు సూరపనేని కల్యాణ్, అట్లూరి గాంధీ, గద్దే వెంకటరామాంజనేయులు (రాము), ఎంపీడీవో వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమానికి జగనన్న కావాలి

ముదినేపల్లి రూరల్ : మండలం చిగురుకోటలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పించారు. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు రాచూరి రాధ, చొప్పర్ల సునీత, ఎంపీటీసీ సభ్యురాలు పేరం నాగలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోత్రు ఏసుబాబు, నాయకులు బొర్రా శేషుబాబు, కుమార్, పృథ్వీ పాల్గొన్నారు.

చినపారుపూడి: మండలంలోని చినపారుపూడి సచివాలయం వద్ద 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు రావాలి' అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఎంపీడీవో టీసీతామహాలక్ష్మి, ఈవోపీఆర్డీ వంగా శ్రీనివాసరావు ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. జాజుల చిన్నారి, గోళ్ళ సోమేశ్వరరావు, సర్పంచ్ నగుళ్ళ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు చిగురుపాటి శ్రీధర్, చక్రవర్తి, సుభాకర్ పాల్గొన్నారు.

మండవల్లి: మండలంలోని అయ్యవారిరుద్రవరంలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) తనయులు దూలం వీరశ్యామ్‌కుమార్ పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. పథకాల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగుర వేశారు. వైస్ ఎంపీపీ అగస్తే ఆదివిష్ణు, చేబోయిన వీర్రాజు, ఎంపీటీసీ చిన్ని కృష్ణయాదవ్, అప్పాపురం సర్పంచ్ బుర్ల భోగేశ్వరరావు, మెండా సురేష్, సొసైటీ అధ్యక్షుడు బొమ్మనబోయినగోకర్ణ యాదవ్, బొట్బొలి రత్తయ్యనాయుడు, ఇంటి నాగరాజు, అధ్యక్షుడు మల్లికార్జునరావు, కరేటి మహాలక్ష్ముడు, షేక్‌బేబీజాన్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం..

గుడ్లవల్లేరు: పేదల సంక్షేమమే జగనన్న లక్ష్యం అని ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి అన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమం సందర్భంగా కౌతవరంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వలన పొందిన లబ్ధిపై అవగాహన సదస్సును నిర్వహించారు. కేడీసీసీబీ డైరెక్టర్ పడమటి సుజాత, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, ఎంపీపీ కొడాలి సురేష్, శాయన రవి, కోటప్రోలు నాగు, ఈఓపీఆర్డీ వి.దిలీప్‌కుమార్, కార్యదర్శి సీహెచ్.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ స్వచ్ఛమైన తాగునీరు

ఎమ్మెల్యే డీఎన్నార్



కొచ్చెర్లలో మైక్రోవాటర్ ఫిల్టర్ నీటిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: ప్రతి కుటుంబానికీ సచ్ఛమైన తాగునీరు అందించటమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండలంలోని కొచ్చెర్లలో రూ.6 లక్షల దాతల సాయంతో నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వడ్డి వెంకట మహాలక్ష్మి, పాండురంగరావు జ్ఞాపకార్థం సాయం అందించిన వారి కుమారుడు బ్రహ్మానందరావును ఎమ్మెల్యే అభినందించి, పూలమాలతో సత్కరించారు. ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, బీసీ నాయకులు చేబోయిన వీర్రాజు, సర్పంచులు ఆలరాము, నరహరిశెట్టి నరసయ్య, అనపర్తి వడ్డికాసులు, సింగనపల్లి రామకృష్ణ, ఎంపీటీసీ గుమ్మడి వెంకటేశ్వరరావు, దేవపూడి పీఏసీఎస్ అధ్యక్షుడు కట్టా మహేష్, నున్న కనకరాజు, వడ్డి గంగరాజు, మాజీ సర్పంచ్ పెద్రాజు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యంతో ముందుకెళితే విజయం తథ్యం

కైకలూరు: విద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని నిర్ణయించుకుని ముందుకెళితే విజయం సాధించవచ్చని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. స్థానిక నేషనల్ స్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన బాలోత్సవ్-2023 ముగింపు వేడుకలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక చేయూత అందిస్తోందని చెప్పారు. ఎంపీపీ అడవి కృష్ణ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర బీసీ నాయకులు చేబోయిన వీర్రాజు, స్కూల్ కరస్పాండెంట్ గురజాడ చంద్రమోహన్ మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీతో కలిసి తహసీల్దార్ కార్యాలయ భవనం ప్రారంభించిన కలెక్టర్



రెవెన్యూ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

కైకలూరు: జిల్లాలో ఎక్కడా లేని విధంగా అధునాతన వసతులతో కైకలూరులో తహసీల్దారు కార్యాలయం దాతల సాయంతో భవనం నిర్మించడం అభినందనీయమని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణతో కలిసి నూతన భవనాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే డీఎన్నార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా విరాళం, ఎమ్మెల్యే సహకారంతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేయగలిగామన్నారు. స్థానిక తహసీల్దారు బి.మురళీకృష్ణను అభినందించారు. కైకలూరులో జగనన్న గ్రీన్ లేఔట్ పూర్తయిన తర్వాత రాష్ట్రస్థాయిలో గుర్తింపు వస్తుందని అన్నారు. కొల్లేరు ఏకో సెన్సిటివ్ జోన్ హద్దులు నిర్ణయించడానికి కొల్లేరు గ్రామాల్లో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయాలు తెలుసుకుంటున్నట్టు వివరించారు. 20 సంవత్సరాలు ప్రభుత్వ అసైన్‌మెంటు భూములు సాగు చేసుకునే రైతులకు భూమి హక్కును కల్పిస్తూ పత్రాలను రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని ఈనెల 17న నూజివీడులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారన్నారు. ఏలూరు జిల్లాలో సుమారు 8000 మందికి ఈ పత్రాలు అందజేస్తామని తెలిపారు. కొల్లేరు ద్వీపా భూములను పరిశీలించి ఆర్‌అండ్‌బీ రోడ్డు నోట్ ఫైల్ చేయించే ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ కలెక్టర్ ప్రోత్సాహంతో ప్రభుత్వ నిధులు, దాతల సహకారంతో భవనాన్ని నిర్మించామని చెప్పారు. కలెక్టర్ వెంకటేష్, ప్రధాన దాతలు నెక్స్‌జెన్ కంపెనీ జీఎం సుబ్రహ్మణ్యం, జంపన రామలింగరాజు, కొండ్రెడ్డి పెదబాబు, వశిష్ట నిర్మాణ కంపెనీ జీఎం నాగరాజు, ఇతరులను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఘనంగా సన్మానించారు. ఆర్డీఓ ఎస్ఎస్‌కే ఖాజావలి పాల్గొన్నారు. పలు అంశాలపై కలెక్టర్‌కు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే డీఎన్నార్ వినతిపత్రం అందించారు.

బ్యానర్ల తొలగింపు

పామర్రు: స్థానిక నాలుగురోడ్ల కూడలి వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా ఉన్న బ్యానర్లను పోలీసులు బుధవారం తొలగించారు. పామర్రు సీఐ సుభాకర్ మాట్లాడుతూ పంచాయతీ సహకారంతో కూడలి వద్ద ఉన్న రాజకీయ పార్టీల బ్యానర్లను తొలగించమన్నారు. తొలుత టీడీపీ నేతలు బ్యానర్ల తొలగింపుపై గొడవకు దిగారని, ఈ విషయమై బ్యానర్లను తొలగించక పోతే కలిగే ఇబ్బందులను వివరించామని తెలిపారు. దీంతో తొలగింపునకు అంగీకరించారని అన్నారు. ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పామర్రు పంచాయతీ కార్యదర్శి సలీం, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

గుడివాడ టౌన్: పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ పోటీల్లో తమ విద్యార్థులు పతకాలు సాధించినట్టు ఏఎన్నార్ కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ తెలిపారు. బుధవారం కళాశాల కార్యాలయంలో క్రీడాకారులను అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈనెల 13, 14 తేదీల్లో ఇబ్రహీంపట్నంలో జరిగిన అంతర్ కళాశాలల పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ పోటీలలో తమ విద్యార్థులు టీఎంఎస్ఎస్ మారుతి 59 కిలోల విభాగంలో వెండి పతకం, పి.విజయ్ 93 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కాంస్య పతకం, ఎస్.నితీష్‌కుమార్ 65 కిలోల బాడీ బిల్డింగ్ పోటీల్లో కాంస్య పతకం, డి.పూజిత్ కుమార్ 80 కిలోల బాడీ బిల్డింగ్ విభాగంలో కాంస్య పతకం, కె.రంజిత్ కుమార్ 60 కిలోల బాడీ బిల్డింగ్‌లో కాంస్య పతకం సాధించారన్నారు.

విద్యార్థులకు దాతల సాయం



విద్యోపకరణాలను విద్యార్థులకు అందిస్తున్న సర్పంచ్ త్రినేత్రి

అడ్డాడ(పామర్రు): మండలంలోని అడ్డాడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు దాతలు పాఠశాల అవసరాలను బుధవారం అందజేశారు. వీరపనేని బసవయ్య చౌదరి మెమోరియల్ ట్రస్టు తరఫున నిర్వాహకులు నిరంజన్ సౌజన్యంతో పాఠశాలకు అవసరమైన డ్యుయల్ డెస్కులు 4, ఎడ్యుకేషన్ చార్టులు, క్యారమ్స్, విద్యార్థులకు మెడల్స్‌లను ఉచితంగా అందజేశారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ పామర్తి త్రినేత్రి, ఎంఈవో జీ పద్మవాణి, పాఠశాల హెచ్ఎం విశాలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

జమీదగ్గుమిల్లి(పామర్రు): పదవ తరగతిలో ఉత్తీర్ణులైనవారికి దాత సహకారంతో నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. మండల పరిధిలోని జమీదగ్గుమిల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు దాతలు బుధవారం నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్ఎం టీఎస్ హను ప్రసాద్ మాట్లాడుతూ శీతాల పోతురాజు కనకరత్నాలు చారిటబుల్ ట్రస్టు ద్వారా శీతాల రవీంద్ర నాథ్ సౌజన్యంతో హైస్కూల్‌లో 2022-23 ఏడాదిలో పదవ తరగతిలో ఉత్తీర్ణులైనవారికి నగదుప్రోత్సాహకాలను ఇచ్చారని తెలిపారు. దాత రవీంద్రనాధ్‌ను పాఠశాల నిర్వాహకులు సన్మానించారు. గ్రామసర్పంచ్ కె.చంద్రశేఖర్‌రావు, ఎంఈవో పద్మావాణి, విశ్రాంత హెచ్ఎం శీతాల మధుసూదనరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే చర్యలు

గుడివాడరూరల్: బాల్య వివాహాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ పేర్కొన్నారు. గుడివాడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో గుడ్‌మన్‌పేటలోని 13వ వార్డు సచివాలయం వద్ద 'బాల్య వివాహాలను అరికడదాం' అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో డీఎస్పీ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. బాల్య వివాహాలు జరిగితే పోలీసులకుగాని, ఐసీడీఎస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. సీఐ బి.తులసీధర్, ఆర్ఐ నాగబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు మామిళ్ల ఎలీషా, సురేఖ, ఆశా, అంగన్‌వాడీ, ఐసీడీఎస్ అధికారులు, గుడ్‌మన్‌పేట ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

నిందితుల అరెస్ట్

కూచిపూడి(మొవ్వ): మండలంలోని కూచిపూడి అగ్రహారంలో ఈ నెల 12న జరిగిన వివాహిత పెనుమూడి గాయత్రి అనుమానాస్పద మృతి కేసులో నిదితులను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు కూచిపూడి ఎస్ఐ డి.సందీప్ బుధవారం తెలిపారు. ఈ సంఘటనపై గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ నేతృత్వంలో నిధుతులను అరెస్ట్ చేసి మొవ్వ జేఎఫ్‌సీఎం కోర్టులో మంగళవారం రాత్రి హాజరు పరచగా న్యాయమూర్తి 14రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. గాయత్రి మృతికి కారుకులైన భర్త పెనుమూడి స్వాతి కిరణ్, మామ పెనుమూడి బాబురావులను అవనిగడ్డ జైలుకి, అత్త పెనుమూడి లలిత కుమారిని మచిలీపట్నం సబ్ జైలుకి పంపినట్లు వివరించారు.

ఇసుక లారీ స్వాధీనం

తోట్లవల్లూరు: ఇసుక అక్రమ రవాణకు పాల్పడుతున్న లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరికపర్రు రోడ్డులో నుంచి ఉయ్యూరు వైపునకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీని ఎస్ఐ పి.విశ్వనాథ్ బుధవారం పట్టుకున్నారు. పట్టుబడిన లారీని తహసీల్దార్ కార్యాలయానికి అప్పగించినట్లు ఆయన తెలిపారు.

పుస్తక పఠనం అలవరచుకోవాలి



పమిడిముక్కల గ్రంథాలయంలో..



ముదినేపల్లి శాఖా గ్రంథాలయంలో..

మండవల్లి: మండవల్లి గ్రంథాలయ వారోత్సవాల్లో ఎస్ఐ టి.రామకృష్ణ పాల్గొన్నారు. పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవడం వల్ల కాంపిటేటివ్ స్పిరిట్ ఏర్పడుతుందని విద్యార్థులకు సూచించారు. పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. గ్రంథాలయాధికారి షేక్ పర్వీన, హైస్కూల్ లైబ్రరీ అసిస్టెంట్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు. గ్రంథాలయానికి సాహితీ మిత్రులు చింతపల్లి వెంకటనారాయణ 35 పుస్తకాలు, డి.రాజ్‌కుమార్ 20 పుస్తకాలను ఐక్య వేదిక జిల్లా కార్యదర్శి ఎల్ఎస్ భాస్కరరావు ద్వారా గ్రంథాలయాధికారి పర్వీనకు అందజేశారు.

ముదినేపల్లి రూరల్ : స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు పర్యావరణం - పరిరక్షణపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి ఎం.శ్రీదేవి పుస్తక పఠనం చేయించారు. వ్యాసరచన, చిత్రలేఖనం, 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. మండల పరిషత్ ఏఓ కె.రమణబాబు, విద్యావేత్తలు కనకమోహన్, లక్ష్మీకుమారి, గిరిధర్ పాల్గొన్నారు.

పామర్రు: పుస్తక పఠనంతో ఎంతో విజ్ఞానం సమకూరుతుందని పామర్రు శాఖ గ్రంథాలయ అధికారిణి ఎం.ఝాన్సీరాణి తెలిపారు. బుధవారం పుస్తక పఠనం నిర్వహించారు. రైల్వే బోర్డు మెంబర్ రేకపల్లి శ్రీనివాసరావు, స్థానికులు జీ రత్నారావు, కె.మరియన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

జమీగొల్వేపల్లిలో..

గ్రామంలోని తృతీయ శ్రేణి గ్రంథాలయంలో పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విశ్రాంత ఉద్యోగి డి.లలితా ప్రసాద్ పాల్గొన్నారు. మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. వ్యాసరచన, వక్తృత్వం పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారి వి.నాగ సురేష్, ఎంపీటీసీ వై అరవింద్, ఉపాధ్యాయులు సీతారామయ్య, గుమ్మడి ఉషాదేవి, యోగా గురువుపొట్లూరి వెంకట ధర్మారావు, పీహెచ్‌సీ సిబ్బంది గామస్తులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: స్థానిక గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను గుడివాడ డీవైఈవో పద్మారాణి ప్రారంభించారు. ఎంఈవో శ్రీనివాస్, హెచ్ఎం కేశవనారాయణ, గ్రంథపాలకుడు సాలార్ షరీఫ్ పాల్గొన్నారు. కపిలేశ్వరపురంలో పుస్తక ప్రదర్శనలో జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, యేనుగ మస్తాన్‌రావు, లైబ్రేరియన్ వెనిగళ్ల ప్రతాప్ పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయం, రాజేంద్రనగర్‌లోని శాఖా గ్రంథాలయం, నందివాడ మండలంలోని నందివాడ, తమిరిశలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం చదవడం నాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గుడివాడ గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, రాజేంద్రనగర్ గ్రంథాలయ ఇన్‌చార్జ్ పి.సునీత, నందివాడ ఇన్‌చార్జ్ లంకపల్లి జయరాజు, తమిరిశ ఇన్‌చార్జ్ యు.శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: స్థానిక బ్రాంచి గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను బుధవారం ఎంఈవో జి.వెంకటేశ్వరరావు ప్రారంభించారు. మంచివిజ్ఞానానికి గ్రంథాలయాలు దోహదం చేస్తాయన్నారు. ఎంఈఓ-2 సురేష్, గ్రంథాలయాధికారి బాబూరావు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

వెంట్రప్రగడ (పెదపారుపూడి): గ్రంథాలయాల్లో వారోత్సవాల సందర్భంగా బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. వెంట్రప్రగడ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎస్ రహీం పాల్గొన్నారు. యలమర్రు గ్రంథాయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. హైస్కూల్ హెచ్ఎం, గ్రంథాలయాధికారి రవిచంద్ర పాల్గొన్నారు. పెదపారుపూడి గ్రంథాలయంలో పుస్తక పదర్శను ఎంఈఓ-2 వి.సురేష్ ప్రారంభించారు. గ్రంథాలయాధికారి ఎంవీఎస్ లక్ష్మి పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు, అంగలూరు గ్రంథాలయాల్లో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తకాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. కౌతవరం, డోకిపర్రు గ్రంథాలయాల్లో వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారులు టి.వాణి, పి.వి.వి.పద్మజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్‌లో తనిఖీలు

కలిదిండి: స్థానిక బీసీ బాలికల వసతి గృహాన్ని ఎంఈఓ పి.ప్రభకర్‌రావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. బాలికల హాస్టల్‌లో 60 మంది విద్యార్థులకు 20 మంది ఉన్నట్లు చెప్పారు. వార్డెన్ శ్రీదేవి మిగిలిన విద్యార్థులు ఇళ్లకు వెళ్లి రాలేదని, రికార్డ్స్ అందుబాటులో లేవని సమాధానం చెప్పారన్నారు. మెనూ ప్రకారం ఉదయం జీరా రైస్, వెజిటబుల్ కర్రీ వండకుండా వైట్ రైస్, చట్నీతో విద్యార్థులకు పెడుతున్నట్టు గుర్తించామన్నారు. బీసీ వెల్ఫేర్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

రాష్ట్రాభివృద్ధికి జగనన్న అవసరం

కలిదిండి: మండలంలోని గుర్వాయిపాలెం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు కుమారుడు వినయ్ నాయకులతో కలిసి ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు పార్టీ జెండా ఎగురవేసి, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, పార్టీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, బీసీ నాయకులు కొల్లాటి సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ బత్తిన ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీ గోదావరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకుల్లో పొదుపు చేద్దాం

గుడివాడ టౌన్: సహకార బ్యాంకులు అనేక విధాలుగా ప్రజలకు ఉపయోగపడుతున్నాయని గుడివాడ డివిజన్ సహకార బ్యాంక్ అధికారిణి బి.విజయలక్ష్మి అ న్నారు. స్థానిక ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వద్ద బుధవారం సహకార వారోత్సవాలను ఆమె ప్రారంభించారు. సహకార జెండాను ఎగురవేశారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణ వీరయ్య (బాబ్జి), బ్యాంక్ డైరక్టర్‌లు సానా భోగేశ్వరరావు, దారం నరసింహారావు, ఆర్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, సీఈఓ టీఎస్ఎస్ఆర్ చౌదరి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ హరనాథ్‌బాబు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

ఎకో సెన్సిటివ్ జోన్‌పై అవగాహన



రేంజర్‌కు వినతపత్రం అందిస్తున్న పెద్దలు, చిత్రంలో ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: కొల్లేరు చుట్టూ 500 మీటర్ల వరకు ఎకో సెన్సిటివ్ జోన్ (సున్నిత పర్యావరణ ప్రాంతం)ను నిర్ణయించవద్దని పలువురు కొల్లేరు గ్రామాల పెద్దలు అటవీ అధికారులను కోరారు. కైకలూరు తహసీల్దారు కార్యాలయం వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో 'కొల్లేరు అభయారణ్య ప్రతిపాదన సున్నిత పర్యావరణ ప్రాంతంపై ప్రజా అవగాహన కార్యక్రమం' బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ హాజరయ్యారు. కొల్లేరు గ్రామాల తరుపున ఎమ్మెల్సీ సైతం అటవీ అధికారులకు వినతిపత్రం అందించారు. తహసీల్దారు బి.మురళీకృష్ణ, అటవీశాఖ డిప్యూటీ రేంజర్ సూర్యప్రకాష్, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.